# నవ్వనా? ఏడ్వనా?

రచన: "రాసు"

'రాయ్ చౌరే లాల్' అధికారవర్గంలో చెప్పుకోతగ్గ మనిషి. గ్రామంలో అందరికీ పనికొచ్చే పన్లు అధికంగా చేయడం వల్ల అందరి మన్ననలకీ పాత్రుడయ్యేడు. బీదవాళ్ళంటే అతనికి ప్రాణం, దాన ధర్మాలంటే చెవి కోసుకుంటాడు. ముసలిగా ఉంటూ కొద్దిరోజుల నుండీ హృద్రోగం వల్ల మంచంపట్టి హఠాత్తుగా నేడు మరణించాడు.

ఆయన మరణవార్త విని విచారించని వాళ్ళు లేరు. పెద్దా చిన్నా, అంతా వందల కొలదీ ఆయనను శ్మశానానికి తీసుకువెళ్ళడంలో పాల్గొన్నారు. అందులో నేకూడా. అంతా కలిసి ముసలిగారి మృతదేహాన్ని శ్మశానానికి చేర్చారు. కొద్దిసేపట్లో చితి పేర్చి దేహానికి నిప్పంటించారు. వేసవి కాలం. ఎండుకర్రలు, అందుచేత వేగంగానే అంటుకున్నాయి కర్రలు. మంట కూడా ఎత్తుగా వస్తూంది. వేసవికాలం కనుక ఎండకూడా తీవ్రంగా ఉంది. దానికి తోడు చితినుండి వేడిగాలి నాల్గువైపులా ప్రసరిస్తోంది. 'ఇళ్లకు ఎప్పుడు పోదామా' అని అంతా తొందర పడ్తున్నారు.

నేకూడా, మరికొంతమంది మిత్రులతో కల్సి. ఒక పుల్లతో నేలమీద గీతలు గీస్తూ, ఒక చెట్టు క్రింద కూర్చుని హస్కు కొడుతున్నాను. ఇంతలో దూరంగా పోతూ పోతూ, ఒక మహానుభావుడు బహుశా ఇదివరలో నన్ను చూసి ఉండొచ్చు. పాత పరిచయం ఉన్నట్లు దగ్గరకి రాసాగేడు. వస్తూనే చేతులు జోడించి నమస్కారం చేశాడు. అతని వివరాల గురించి నాకు తలా తోకా అందలేదు. అయినప్పటికీ ప్రయత్నిస్తున్నా. కాని ప్రతి నమస్కారం చేయకపోతే ఎలా? అందుచేత ఆచార ప్రకారంగా ప్రతి నమస్కారం చేశా. అంతేకాదు. వెంటనే ఏదో సంభాషణ కూడా మొదలెట్టాలిగా మరి. అందుచేత 'ఏమండీ? ఏమిటి విశేషాలు? అంతా అంతా కులాసాయేనా?' అనడిగా. అంతకు తప్పితే. ముక్కూ మొగం తెలియని వ్యక్తిని ఎక్కువేం అడుగుతా?

దానికి ప్రతిగా అతను నెమ్మదిగా ఇలా మొదలెట్టాడు. "అయ్యా! ఏం చెప్పమన్నారు? పరిస్థితులన్నీ పూర్తిగా మారిపోయేయి. ఇప్పుడేం వ్యాపారమేం బాగుండలేదు. అందుచేత మరో వృత్తేదైనా చూద్దామనుకుంటున్నా!"

"ఇంతకీ అసలు సంగతేమిటి? మీకిప్పుడొచ్చిన కష్టం ఏమిటో చెప్తే నాకు తోచిన సహాయం నేను చేస్తా!

ఆ మాట అనగానే దానికి అతను చెప్పిన సమాధానం ఎన్ని జన్మాలకైనా మరపురానిది. మరుద్దామన్నా మరపు రావడంలేదు. తన సమాధానంలో మానవుల కుండే స్వభావ సిద్ధమైన స్వార్థం నగ్నంగా కన్పించింది. అతని ముఖం, రోగపీడితుని ముఖంలా నీరసంగా ఉంది ఆఖరికి రెండు చేతులూ జోడించి నావైపు సారించి అతిదీనంగా ఇలా అన్నాడు. "ఏం చెప్పమన్నారు బాబూ! ఇన్ఫ్లూయంజా వచ్చిన మొదటిరోజులు తెల్సుగా? అప్పట్లో రోజుకి 2, 3 వందల శవాలు సులువుగా తయ్యారయ్యేవి. మందూ, మాకు అప్పట్లో విరివిగ్గా దొరికేవి కావు, ఉన్నా చాలా ఖరీదు....

"ఆ మాట వినగానే పాపం, ఇంటో కష్టించి సంపాదించే వాళ్లెవరైనా పోయారేమో అన్న అనుమానం వేసింది. ఇంతలో అతను విషయాన్ని పొడిగించాడు

"అందుచేత మందూ మాకూ లేక చచ్చేవాళ్ల సంఖ్య ఎక్కువగా ఉండేది. దానితోపాటు రోజుకి 60, 70 రూపాయలు తేలిగ్గా దొరికేవి. వ్యాపారంకూడా బాగా సాగేది. రోజుకి 10, 15 పుట్ల కర్ర అమ్మేది. ఇప్పుడేం వుంది? రోజల్లా, దోమల్ని కొట్టుకుంటూ. ఈగల్ని తోలుకుంటూ, కూర్చోవలసి వస్తోంది. ఇప్పుడు రోజుకి అరపుట్టికూడా పోవడం లేదు ఇలా ఉంది మా పరిస్థితి!"

ఈ స్వార్థ భావన చూసి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. శ్మశానంలో కర్రల దుకాణం పెట్టుకొన్న దుకాణదారు తన మిత్రుల మరణం తనకి లాభదాయకంగా భావిస్తున్నాడు. అతనికి ఏమాత్రం పరమార్థ చింతలేదు స్వార్థం తప్ప. అది చూచిన వెంటనే నాలో ఈ ప్రశ్న ఉదయించింది-" నవ్వనా? ఏడ్వనా?"

కర్రలవాడికి యివ్వవలసిన డబ్బు ఇచ్చివేశారు. బ్రాహ్మణులకు కూడా యివ్వవలసిన దక్షిణతాంబూలాలు యిచ్చివేశారు. చితి కొంచెం శాంతించింది. శ్మశానం నుండి అంతా తిరిగి వచ్చేసే వేళ అయింది. మనుష్యుల దీనవదనాలు మరలా మామూలుగా తయారయ్యాయి. ఇంతలో అక్కడి కాటికాపరులు జింకుషెడ్ వైపు వెళ్తున్న మమ్మల్నడ్డి వేశారు. ఎదురుగా వచ్చి వంగి వంగి, సలాములు చేయడం మొదలెట్టారు. అదంతా చూడగానే వాళ్ళేదో అడగాలనుకుంటున్నారని గ్రహించా. వెంటనే నేనడిగా-

"ఏమిటి విశేషం?"

"ఏం లేదు బాబూ! పని సాదాగా పూర్తియిపోయినాది, మరేదో, మా ఇనాం మా కిచ్చేండి!!" అనడిగేడు వారిలో ఒకడు.

మృత్యువువంటి విషాదవార్త తదుపరి, శ్మశానంలోని కాటికాపరులు కూడా వారి బహుమతులు అడుగుతారన్న సంగతి కలలో కూడా ఊహించని విషయం. దాన్నలా చూస్తూఉంటే అటువంటివే మరికొన్ని విషయాలు జ్ఞాపకానికి వచ్చేయి. కోర్టుకి వెళ్తే జయంమనదో,

(తరువాయి 18 వ పేజీలో)

## నవ్వనా? ఏడ్వనా?

(15వ పేజీ తరువాయి)

కాదో ముందు తెలియదు. కానికోర్టు బంట్రోతు బహుమతిమాత్రం తప్పడు. అలా ఉంది. ఇక్కడి పద్ధతి కూడా. గొడ్డువాడు గొడ్డుకేడిస్తే. గొడారి వాడు తోలు కేడ్చాట్ట!' ఇంతకీ వాళ్లకి బహుమతి ఎందుకివ్వాలి ? అని ఆలోచిస్తే ఆ చితిలోని కర్రలు వాళ్ళు పేర్చినవి. ఇంతలో మాలో ఒకడన్నాడు-

'పిచ్చివాడా ! సిగ్గు లేదూ ? ఇటువంటప్పుడా బహుమతడుగుతావు ?' వాళ్ళు సమాధానానికి బదులుగా మరొక రెండు సలాములు కొట్టేరు. వాళ్లతో మాటలు పెంచడం వ్యర్థం. వెంటనే నా చెవుల్లో ఆ కర్రల దుకాణదారు మాటలు ప్రతిధ్వనించాయ్.

బహుమతులడగటం కూలి వాళ్లకూ, నౌకర్లకూ సహజమే. అటువంటప్పుడు వీళ్లదేం తప్పు ? వీళ్లు ఇక్కడ ఉండే నౌకర్లు. వాళ్లు ఇక్కడ తప్పితే మరెక్కడ అడుగుతారు బహుమతి ? ఇంకెలా అడుగుతారు ? ఎప్పుడు అడుగుతారు ? నా వెనకనే నడుస్తున్న మున్సబుగారి చుట్టంతో ఒక రూపాయిపారేయమని సౌంజ్ఞచేశా. అతను వెంటనే ఒక రూపాయినోటు వాళ్లకి తీసి ఇచ్చాడు. ఇంతకీ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఆ రూపాయి తీసుకుని వాళ్లు దారిలోనుండి ,తొలగిపోలేదు.

అంతేకాదు మరికొంచెం ముందుకి వచ్చి, ఇంకావంగివంగి సలాములుచేయడం మొదలెట్టారు. బహుమతి లభించిందన్న సంతోషంలో చేస్తున్నారేమో ననుకొన్నా నేను. అంచేత-

"ఆఁ, దానికేముంది. మీరు పనిచేశారు. దానికి బహుమతి లభించింది, దానికంత ఆర్భాటందేనికి ? మాకు దారిచ్చి మమ్మల్ని పోనివ్వండి." వెంటనే దారిస్తారనుకున్నా. కాని అలాకాదు. పైగా-

"ఏంసామీ ? ఒక్క రూపాయా ? శానాబాగుండాదిసామీ!" ఒకడు. మరోకడు మున్సబుగారి చుట్టంవైపు చూసి-

"మీబోటి ధనవంతులిళ్ళలో, రోజూ చావు పుట్టుక లుంటయ్యా? సంవత్సానికి కొక పర్యాయం ఉండటమే మాకష్టం, అటువంటప్పుడు తమరిలాటోరు, రూపాయి అర్ధ ఇస్తే మాబోటోళ్ళు బతకటం ఎట్టా సామీ ? అసలే తిండిగింజలు మండిపోతున్నయ్యే. పది ఇస్తేగాని వీల్లేదు దొరా!!"

కొద్దిసేపటికి వాళ్ళడిగినంతా యిచ్చి వాళ్ళ నొదిలించుకొనేటప్పటికి మా తలప్రాణం, తోకకు వచ్చింది. మావంటివాళ్ళ ముఖాలమీద 'శ్మశాన వైరాగ్యం' వదిలేసిన చిహ్నాలు స్పష్టంగా కన్పిస్తున్నాయ్. బయటికి రాగానే అంతా మామూలుగా మాట్లాడుకో నారంభించేరు కొంతమంది నాల్గురోడ్లకి దారడుగుతున్నారు, కొంతమంది హోటలు ఎడ్రసడుగుతున్నారు, కొంతమంది రైల్వే టైంటేబులు గుర్తుకు తెచ్చుకుంటున్నారు, కొంతమంది సినిమా హాలు దారిపడుతున్నారు. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే శ్మశాన వాకిటనుండి బయటకు రాగానే ఎవరి విషయాల్లో వాళ్ళు మునిగిపోయారు మామలుగా.

వాహనాలున్నవాళ్ళు వాహనాలు అధిష్టిస్తున్నారు. మరికొంతమంది అటువంటి వాటిలో ఎక్కడైనా జాగాదొరుకుతుందేమో అని ఆశగా చూస్తున్నారు. ఆ ఆశ కూడా లేనివాళ్ళు "మున్సబు మనల్ని ఎండలో చంపేడురా, కనీసం, సమయం చూసైనా చావలేదు" అంటూ కాళ్ళకు బుద్ధిచెప్తున్నారు.

ఇంతలో నా స్నేహితుడొకడు, నాదగ్గర కొచ్చాడు. అతని ముఖంలో ఆశ నిరాశలు రెండూ కలసి ఉన్నాయి. అతను తొందరగా నావెంట రావాలని ప్రయత్నిస్తున్నాడను కున్నాను. కాని అలా కాలేదు. దగ్గరకు వచ్చిన వెంటనే జేబులోంచి ఒక పెద్దకాగితంతీసి ప్రక్కనే కొద్ది దూరంలో కారులో కుర్చొని ఉన్న 'ఛీఫ్ జస్టిస్' గార్కి ఇవ్వమని నన్ను కోరాడు. చెప్పటం మరచాను ఆయన కూడా నాతో శ్మశానానికి వచ్చాడు.

అప్పుడే కారు స్టార్టవడానికి రడీగా ఉంది. అంచేత ఆ కాగితం ఏమిటో చూడడం కాలేదు. కాని, ఏదో అర్జంటుగా దాఖలవ వలసిన కాగితం అయివుంటుందని గ్రహించా. లేకపోతే శ్మశానానికి పట్టుకొనివస్తాడా ? వెంటనే పరుగెత్తుకు వెళ్ళి కారు కదలకముందే, పూర్వ పరిచయంవల్ల అందించగలిగా.

ఆయన ఆకాగితాన్ని పైపైనేచూసి సానుభూతితో -

"మీ మిత్రుడు చాలా ఆలస్యం చేసినందుకు నాకు చాలా విచారంగా ఉంది." అంటూ ఆకాగితాన్ని నాచేతిలో ఉంచేశాడు. కాగితంలోని విషయం తర్వాత చదివేక తెల్సింది. ఆమిత్రుడొక వకీలు, అందుచేత మరణించిన మున్సబుగారి పోస్టు తనకీయవలసిందిగా అప్లికేషను, అదీ, నా ద్వారా దాఖలు చేయించుకొన్నాడు కాని........

"ఎంతపని జరిగిందోయ్, నాకు చాలా విచారంగా ఉంది, మీమిత్రుడు కొంచెం ఆలస్యంచేశాడు, మున్సబుగారి శవాన్ని ఎత్తకుండానే, ఆయన శవం ఉన్నచోటికే మూడు అప్లికేషన్లు వచ్చాయి. అందులో ఒకర్ని ఎంచుకోవడంకూడా జరిగిపోయింది. ఇంకెప్పుడూ ఇలా, ఆలశ్యంగా ఏపనికీ రావద్దని మీమిత్రుడితో చెప్పు" అంటూ కారుపోనిచ్చారు.

నా మిత్రుడి ముఖం నిరాశతో నిండిపోయింది. నా కిప్పటికీ ఆశ్చర్యంగానే ఉంది. శవం ఎత్తకుండానే, ఆ కాళీ స్థానానికి ప్రార్థనా పత్రాలు, శ్మశానం దగ్గర ఇంకోటి. ఇదంతా ఉంటే లోకం పోకడ విచిత్రంగా కన్పించింది. నా మిత్రుడి చిన్నవోయిన ముఖారవిందం ఎదురుగా కన్పిస్తోంది.

"అయ్యో, నా దురదృష్టం, ఆఖరికి శ్మశానంలో కూడా అప్లికేషను దాఖలు

(తరువాయి 29 వ పేజీలో)

## వసంత

(14 వ పేజీ తరువాయి)

అవ్యక్తంగా ఏవేవో ఆలోచనలు సుడులు తిరిగాయి, మళ్ళీ వివాహం చేసికొని వసంత స్థానాన్ని మరో వ్యక్తి కివ్వడమా? హృదయం అయిష్టంగా మూలిగింది తనలో వసంతకి తప్ప మరెవ్వరికీ స్థానంలేదంది.

మర్నాడు నా నిర్ణయాన్ని అమ్మతో చెప్పేశాను. నా బాధను అర్థం చేసుకున్నారు కాబోలు నాన్న మళ్ళీ ఆ విషయం కదపలేదు. పసివాడిలో వసంతి ప్రతిరూపం చూసుకొంటూ ఓ రకమైన సంతృప్తితో కాలం వెళ్ళబుచ్చుతున్నాను.

ఆలోచనా స్రవంతిలోంచి బాహ్యస్మృతిలో కొచ్చేసరికి చీకటి పడుతోంది. మెల్లగాలేచి ఇంటివైపు బయలు దేరాను.

పిల్లవాడు ఉయ్యాలలో ఊగుతున్నాడు. ఉయ్యాల దగ్గర కెళ్ళాను, వాడి చిన్నారి పెదవులమీద చిరునవ్వు నాట్యం చేస్తోంది. ఆ ముఖం అచ్చం వసంత ముఖంలాగే ఉంది.

గదిలోకెళ్ళాను. టేబిల్‌వద్ద కెళ్ళి దాని మీదున్న పూలదండ అందుకొని ఎదురుగా గోడమీద వేలాడుతూన్న వసంతి ఫోటోకి తగిలించాను. చెమ్మగిల్లిన కళ్ళలోంచి ఓ అశ్రుబిందువు రాలి నేలమీద పడింది. అలవాటు పడినట్లుగా ఆ పృథివి ఆ బిందువును తన హృదయంలో దాచుకొంది.

—o—

## నవ్వానా? ఏడ్వానా?

(18 వ పేజీ తరువాయి)

చేయవలసి వచ్చింది. అయినా లాభంలేక పోయిందే!" అని విచారిస్తున్నాడు.

అప్లికేషను ఇచ్చేటప్పుడు అతనికి ముఖంలో నుండి ఆశా కిరణాలు తొంగి చూస్తూ కన్పించాయి. తనేముందు వాడవిన్నీ, తన కంటే ముందు ఇంకెవ్వరూ ఇచ్చే అవకాశం లేదనిన్నీ అతడు ఆశించాడు, దానికి తోడు ఆయనతో పరిచయం ఉన్న నా వంటి మిత్రుడు దొరికినందుకు మరీ సంతోషించాడు. కాని లాభం శూన్యం.

లోకంలోని మనుష్యులు, మనస్తత్వాలూ చూస్తే నాకాశ్చర్యం వేసింది. ఆయన మరణించి రెండు గంటలన్నా పూర్తికా లేదు, కాని ఆయన జాగా పూర్తయి పోయింది, కొత్తవాళ్ళు భర్తీ అయ్యేరు. ఇంకా నయం, ఆయన జబ్బుగా ఉండగానే అప్లికేషన్లు దాఖలు చెయ్యలేదు, అంచేత లోకంలోని మనుష్యులు స్వార్థపరులేకాని, ఆయన చావకుండా అప్లికేషను దాఖలు చేసే అంత నీచులు కాలేదు. దానికి కొంచెం సంతోషించాలి. ఇదంతా చూస్తూ ఉంటే నా మదిలో మరొక మారు ఈ ప్రశ్న ఉదయించింది. "నవ్వానా? ఏడ్వానా?"

(హిందీ మాతృక ఆధారంగా)

---

## ఆకాశవాణి

(17వ పేజీ తరువాయి)

ఇంజనీరింగు ప్యాసై ఉద్యోగం చేసుకుంటూ ఉంటూ ఉండగా తండ్రి లంచగొండితనం తెలుసుకొని ఉద్యోగానికి సెలవో రాజీనామాయో పెట్టి, పుట్టింటికొచ్చి బండివాడికి రూపాయిప్పించి స్నానంచేసి కాఫీ త్రాగి, నాన్నగారు సి. ఐ. డీ పాలు గాక నాన్నా నాన్నా అని అంగలార్చే స్త్రీ పాత్ర ఈలాటి నాటికలో తప్ప మరెక్కడా మచ్చుకైనా కనిపించదు. ఇతివృత్తం సన్నివేశాలు, సంభాషణ పాత్ర పోషణ ఏదీ కూడా నాటకం అనిపించుకునే స్థాయికి రాలేదు. నటన బాగుంది.

---

## కవల పిల్లలు

(18 వ పేజీ తరువాయి)

పిల్లలు పుడతారన్నమాట" అన్నాడు నవ్వుతూ.

"నేనూ అదే అనుకుంటున్నాను మూడు తలలుపోయి, నాలుగు తలలు ఏర్పడ్డయ్యాని" అన్నది సుందరికూడా నవ్వి

"అందుకే శాస్త్ర సమ్మతంగా........"

"ఇంకా చాలించండి మీకబుర్లు మీరును పెద్దవాళ్ళయినకొద్దీ...." అన్నది చిలిపిగా నవ్వుతూ.

సుందరి చెయ్యి పట్టుకుని పెదవులు స్పృశించబోయాడు మోహన్ రావు. అంతలోనే కవలపిల్లలు క్యారుమన్నారు.

---

## సాహిత్యార్ణవం

(18 వ పేజీ తరువాయి)

వర్ణాన్ని చిత్రించి, ఒక పది సమావేశాలు సాధించలేని ప్రయోజనాన్ని సాధించారు. రవీంద్రుని స్మృతి, వారి కీర్తి చిరకాలం ఉండిపోయే కృషి చేశారు.

శ్రీ అబ్బూరి గోపాల కృష్ణగారికి మా అభినందలు.

భయపడకండి

పోలియో అను పిలువబడు స్నాయువాతం చూసి భయపడకండి.

ఆయుర్వేద పద్ధతులలో గ్యారంటిగా కుదర్చగలం.

ఇప్పటికే ఎన్నో కేసులు కుదిర్చాం.

వివరములకు:

శ్రీ లక్ష్మీ నృశింహ
ఆయుర్వేద వైద్యశాల
మచిలీపట్నం.